www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 27 జనవరి 2023

మహనీయులను స్మరించుకుందాం

- జిల్లాను అన్ని రంగాలలో ముందంజలో నిలుపుదాం
- కలెక్టర్ ఎం. హరినారాయణన్

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు ప్రతినిధి: మహనీయులను స్మరించుకొని జిల్లాను అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకుపోతామని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అన్నారు. 74వ భారత గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలను డిటిసి గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. గురువారం ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా జిల్లాలో చేపట్టిన అభివద్ధి సంక్షేమ పథకాల అమలులో సాధించిన ప్రగతిని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మన దేశ స్వాతంత్ర్యం కోసం బాపూజీ నాయకత్వంలో ఎందరో చేసిన త్యాగాలు మనందరికీ స్ఫూర్తిదాయకం కావాలన్నారు. స్వతంత్ర భారతదేశంలో సామాజిక, ఆర్థిక అంతరాలను తగ్గించి దేశ ప్రజలందరి సమానత్వానికి కషి చేసిన భారత రాజ్యాంగ రూపకర్త భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ భీం రావ్ అంబేద్కర్‌తో పాటు ఎందరో మహనీయులను మనందరం ఈ పండుగ వేళ గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వీరు చేసిన కషికి స్మరించుకోవాలని తెలిపారు. మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్నో వినూత్నమైన, ఆదర్శనీయమైన సంక్షేమాభివద్ధి పథకాలను చిత్తూరు జిల్లాలో అందరి సహకారంతో సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో గ్రామ/వార్డు సచివాలయాల వ్యవస్థ ద్వారా 543కు పైగా సేవలను వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. డాక్టర్ వై.ఎస్.ఆర్ రైతు భరోసా ద్వారా ఈ ఏడాది ఇప్పటి వరకు 2,23,092 రైతు కుటుంబాలకు రూ.164.65కోట్లు, ప్రధానమంత్రి కిసాన్ ద్వారా 1,99,923 రైతు కుటుంబాలకు రూ.79.98కోట్లు వారి బ్యాంక్ ఖాతాలకు జమ చేశామని తెలిపారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ద్వారా ఈ ఏడాది 1,57,475 మంది రైతులకు స్వల్ప కాలిక రుణాల కింద 1,160 కోట్లు, 475 మంది రైతులకు దీర్ఘ కాలిక రుణాల కింద 19 కోట్ల రూపాయలు, స్వయం సహాయక రుణాల కింద 1,043 సంఘాలకు 92 కోట్ల రూపాయలు మంజూరు చేశామని తెలిపారు. ఉద్యానశాఖ ద్వారా సమగ్ర ఉద్యాన అభివద్ధి మిషన్ పథకం ద్వారా జిల్లాలో పండ్ల తోటల విస్తరణ పథకం కింద 7.12 కోట్ల రూపాయలతో 889 హెక్టార్లలలో, ప్లాస్టిక్ మల్చింగ్ పథకం కింద 462.96 హెక్టార్లలో ప్రగతి సాధించామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మైక్రోఇరిగేషన్ ప్రాజెక్టు కింద ఈ ఆర్థిక సంవత్సరంలో 4,358మంది రైతులకు 34.72కోట్ల రూపాయలతో 3,816 హెక్టార్లలో డ్రిప్ పరికరములు అందజేశామని తెలిపారు. 39,847 ఎకరాలలో మల్బరీ సాగు చేస్తూ రాష్ట్రంలోనే రెండవ స్థానంలో మన జిల్లా నిలిచిందని, దాదాపు 22,500 మంది సన్న, చిన్నకారు రైతులు మల్బరీ సాగును ముఖ్యమైన జీవన వత్తిగా ఎంచుకున్నారని, దీని వల్ల రైతులకు 698కోట్ల రూపాయలు ఆదాయం చేకూరిందని తెలిపారు. చిత్తూరు జిల్లాను పాల జిల్లాగా మార్పుచేసేందుకు ప్రస్తుతం ఉన్న 16 నుండి 18 లక్షల లీటర్ల ఉత్పత్తిని రానున్న రెండేళ్లలో 20లక్షల లీటర్లకు పెంచేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమం ద్వారా పేదల సొంతింటి కల సాకారం అవుతోందన్నారు. మన జిల్లాలో మొదటి దశలో 71,783 గహాలను ఒక్కొక్కటికీ 1.80లక్షలతో నిర్మించేందుకు 1,292 కోట్ల రూపాయలు, పిఎంఎవై- వైఎస్ఆర్ అర్బన్ హౌసింగ్ పథకం కింద ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 63,989 గహాలు ప్రారంభించగా అందులో 53,861 గహాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని, రాష్ట్రంలోనే అత్యధికంగా మన జిల్లాలో గహ నిర్మాణాల కొరకు 657 కోట్లు ఖర్చుచేశామని తెలిపారు. మహిళల పేరిట ఇంటి పట్టాల మంజూరు కొరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో 90 రోజుల కార్యక్రమం కింద అర్హత కలిగిన 8,095మంది లబ్ధిదారులను గుర్తించగా ఇప్పటి వరకు 5,155 మందికి ఇంటి పట్టాలను పంపిణీ చేశామన్నారు. ఏపీ టిడ్కో ద్వారా 295కోట్ల రూపాయలతో 4,368 ఇళ్ల నిర్మాణం చేపట్టగా, మొదటి దశలో 3,024 గహాలు పూర్తి చేసామని తెలిపారు.

స్టాల్స్‌ను తిలకిస్తున్న కలెక్టర్, ఎస్పీ

పోలీసు వారిచే గౌరవ వందనం స్వీకరించిన కలెక్టర్

చిత్తూరుఅర్బన్: భారత గణతంత్ర దినోత్సవం వేడుకలను డిటిసి గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. గురువారం ఈవేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ ఉదయం 9.05 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.భీమారావు, జిల్లాన్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఐ. కరుణ కుమార్, మూడవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్రీనివాస రావు, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఎన్.రెడ్డెప్ప, జెడ్‌పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, చిత్తూరు నగర మేయర్ అముద, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జిల్లా ఎస్‌పి వై.రిశాంత్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ట్రైనింగ్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్, అడిషనల్ ఎస్‌పి జగదీష్, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్, జడ్పీ వైస్‌ఛైర్మన్ రమ్య, చిత్తూరు ఆర్‌డిఓ రేణుకా, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పురప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం కలెక్టర్ పోలీస్ వారిచే గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ఎస్పితో కలిసి పోలీస్ పెరేడ్‌ను వీక్షించారు. ప్రభుత్వ అభివద్ధి సంక్షేమ పథకాలపై జిల్లాలో సాధించిన ప్రగతిని ప్రసంగించారు. జిల్లాలో ప్రభుత్వం ద్వారా అందిస్తున్న వివిధ పథకాల అమలుకు సంబంధించి వివిధశాఖల శకటాలు సాగిపోయాయి. తదుపరి అగ్ని ప్రమాదాలు ఏర్పడినప్పుడు అదుపు చేయడానికి తీసుకోవలసిన చర్యలను జిల్లా అగ్నిమాపకశాఖ వారు ప్రదర్శించారు. ప్రజలు, విద్యార్థులు ఈకార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం విద్యార్థుల సాంస్కతిక కార్యక్రమాల ద్వారా ఆహుతులను అలరించారు. కలెక్టర్ ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులతో కలసి వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తిలకించారు. ఈసందర్భంగా వివిధ శాఖల ద్వారా లబ్దిదారులకు ఆస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సమాచారశాఖ ద్వారా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆసక్తిగా తిలకించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ముగిశాయి.

నగరపాలక కార్యాలయంలో...

భారత 74వ గణతంత్ర వేడుకలు నగరపాలక కార్యాలయంలో గురువారం ఘనంగా జరిగాయి. నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ జాతీయజెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరపాలక కార్యాలయంలోని గాంధీ విగ్రహానికి నగర మేయర్ ఎస్.అముద, కమిషనర్ డాక్టర్ జె.అరుణ, డిప్యూటీ మేయర్లు ఆర్.చంద్రశేఖర్, రాజేష్ కుమార్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, నగరపాలక అధికారులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ ధనలక్ష్మీ, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, ఎసీపీ రామకష్ణుడు, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, నగరపాలక అధికారులు, ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖ వారిచే ఏర్పాటు చేసిన సాంస్కతిక కార్యక్రమాలు అతిథులను, ప్రజలను అలరించాయి. వివిధ పాఠశాల నుండి విచ్చేసిన విద్యార్థులు నృత్యప్రదర్శనలు ఆహుతులను ఆద్యంతం అలరించింది. ఈప్రదర్శనల్లో పాల్గొన్న పాఠశాల విద్యార్థులను అభినందించి జిల్లా కలెక్టర్ మొమెంటోలు బహుకరించారు.

గణతంత్ర వేడుకల్లో అలరించిన విద్యార్థుల నృత్య ప్రదర్శనలు

తాత, తండ్రి స్ఫూర్తితో...

నేడే కుప్పంలో లోకేష్ 'తొలి అడుగు'

- 11.03 నిమిషాలకు ముహూర్తం
- సాయంత్రం 'యువగళం' బహిరంగసభ


టిడిపి అభిమానితో నారా లోకేష్

ప్రజాశక్తి - చిత్తూరు ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం సందర్భంగా తాత ఎన్టీఆర్ చేపట్టిన యాత్ర, నవ్యాంధ్ర కోసం తండ్రి చేపట్టిన పాదయాత్ర స్ఫూర్తితో టిడిపి యువనేత నారా లోకేష్ 'యువగళం' పేరుతో పాదయాత్ర చేపట్టనున్నారు. శుక్రవారం ఉదయం 11.03 నిమిషాలకు తొలి అడుగు వేసేందుకు ముహూర్తం ఖరారు చేశారు. సాయంత్రం భారీ బహిరంగసభ జరగనుంది. తొలిరోజు దాదాపు 50వేల పైనే టిడిపి శ్రేణులు బహిరంగసభకు హాజరవుతారని అంచనా. అయితే అధికార పార్టీ ఏ విధంగా 'అడ్డు' పుల్లలు వేస్తుందనేది వేచి చూడాల్సిందే. ఇప్పటికే జీవో నంబర్ 1 తీసుకొచ్చి, 17 షరతులతో ఎస్‌పి పాదయాత్రకు అనుమతిని ఇచ్చారు. అయితే టిడిపి శ్రేణులు మాత్రం ఎన్ని ఆటంకాలు సృష్టించినా తమ నేత నారా లోకేష్ పాదయాత్ర సజావుగా శ్రీకాకుళం జిల్లా వరకూ సాగుతుందని అధికార పార్టీకి ధీటుగానే సమాధానం ఇస్తున్నారు. దీంతో కుప్పంలో నారా లోకేష్ పాదయాత్ర ఒకింత టెన్షన్ టెన్షన్‌గానే సాగనుంది.

రానున్న ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా నారా లోకేష్ పాదయాత్ర సాగనుంది. 'యువగళం' పేరుతో అధికార పార్టీ పాలనపై విమర్శలు చేస్తూ, ప్రజా సమస్యలు తెలుసుకుంటూ దాదాపు 400 రోజుల పాటు యాత్ర చేపట్టనున్నారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని నివాసం నుంచి తల్లిదండ్రులు భువనేశ్వరి, నారా చంద్రబాబునాయుడు ఆశిస్సులు తీసుకుని బయల్దేరారు. కడప జిల్లాలో దర్గాను, తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. గురువారం రాత్రికే లోకేష్ కుప్పం చేరుకున్నారు. ఆర్ అండ్ బి అతిథిగృహంలో బస చేశారు.

కుప్పంలో శుక్రవారం వరదరాజుల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, 11.03 గంటలకు పాదయాత్ర తొలి అడుగు వేయనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు బహిరంగసభలో పాల్గొని ప్రసంగిస్తారు. సభ అనంతరం కుప్పం ప్రభుత్వాసుపత్రి, శెట్టిపల్లి క్రాస్, బెగ్గిలిపల్లి క్రాస్ మీదుగా తొలిరోజు 8.5 కిలోమీటర్ల దూరం యాత్ర సాగేలా రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేశారు. మూడు రోజుల పాటు కుప్పం నియోజకవర్గంలోనే లోకేష్ పాదయాత్ర సాగనుంది. ప్రజలతో మమేకం అవుతూ, కార్యకర్తలను పలకరిస్తూ, సమస్యలు వింటూ, వినతులు స్వీకరిస్తూ పాదయాత్ర సాగనుంది.

నారా లోకేష్‌కు ఘనంగా స్వాగతం పలుకుతున్న మహిళలు, తెలుగు తమ్ముళ్లు

జిల్లా ముఖ్యనాయకులతో చర్చిస్తున్న లోకేష్

లబ్ధిదారులకు రూ.1,163 కోట్ల ఆస్తుల పంపిణీ

లబ్దిదార్లకు చెక్కులు పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: 74వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా డిటిసి గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన స్టాల్స్ నందు లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ ఆస్తుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ వివిధ శాఖల ద్వారా రూ.1,163 కోట్లకు సంబంధించి ఆస్తులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా డిఆర్‌డిఏ శాఖ ద్వారా బ్యాంకు లింకేజీ కింద 16,749 ఎస్‌హెచ్‌జి గ్రూప్‌లకు రూ.815.39 కోట్ల మెగా చెక్కును, స్త్రీ నిధి కింద 34,927 ఎస్‌హెచ్ గ్రూపులకు రూ.142.19కోట్ల మెగా చెక్కును మొత్తం 957.58 కోట్ల మెగా చెక్కు, మెప్మా ద్వారా బ్యాంకు లింకేజీ కింద రూ.1,876కోట్లు ఎస్‌హెచ్ గ్రూప్‌లకు రూ.202 కోట్ల రూపాయల మెగా చెక్కు, విభిన్న ప్రతిభావంతులు, వయోవద్ధుల సంక్షేమ శాఖ ద్వారా రూ.44లక్షలతో 36 మందికి రిట్రో ఫిటడ్ మోటోరైజ్డ్ స్కూటర్‌లు, ఇద్దరికి టచ్‌ఫోన్ లు, ఒక లాప్ టాప్‌లు, ఉద్యాన శాఖ ద్వారా 260 మంది రైతులకు రూ.2.41 కోట్ల మెగా చెక్కును జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అందించారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ

ప్రజాశక్తి- శాంతిపురం: కుప్పం నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఇన్‌ఛార్జి కె.చంద్రమౌళి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం క్రికెట్ టోర్నమెంట్‌ను లాంఛనంగా టాస్ వేసి ఎమ్మెల్సీ కెఆర్‌జె.భరత్ ప్రారంభించారు. అనంతరం కొంత సమయంలో యువకులతో కలిసి క్రికెట్ ఆడారు. ఈ సంరద్భంగా పలువురు పాత్రికేయులను, నేతను బౌలింగ్ చేయగా ఎమ్మెల్సీ భరత్ బ్యాటింగ్ చేశారు. జడ్పిటిసి శ్రీనివాసులు, ఎంపీపీ వసుంధర కోదండరెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నాగభూషణమ్మ సుబ్బరాజు, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగమ్మ చెంగప్ప, అద్విశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ జేఎం.కష్ణమూర్తి, నేతలు చలపతిరెడ్డి, శంకర్‌రెడ్డి, మాజీ ఏఎంసి సభ్యుడు బాబు, రాళ్ళబుదుగురు ఎస్సై డి.మునిస్వామి తదితరులున్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ భరత్

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళు

మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి- పులిచెర్ల

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళు అని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. పులిచెర్ల మండలం అయ్యావాండ్లపల్లి, రాజులపల్లి, దేవలంపేట, దిగువపోకల వారిపల్లి, 102 రామిరెడ్డిగారిపల్లి, ఎర్రపాపిరెడ్డిగారిపల్లి, పులిచెర్ల, రెడ్డివారిపల్లి, దేవలంపేట, కమ్మపల్లి, పాళెం పంచాయతీల్లో గురువారం మంత్రి పెద్దిరెడ్డి విస్తతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పులిచర్ల మండలంలో అభివద్ధి పనులు కొనసాగుతున్నాయని, ఇప్పటికే రోడ్లు, డ్రెయిన్లు, సచివాలయాలు, ఆర్బికేలు, హెల్త్ క్లినిక్స్ లాంటివి నిర్మించి అభివద్ధి చేశామన్నారు. నిర్మాణంలో ఉన్న ఆవులపల్లి ప్రాజెక్టు పూర్తయితే పులిచెర్ల మండలానికి ఇకపై తాగు, సాగు నీటి సమస్య ఉండదన్నారు. వీలైనంత త్వరగా నీరు అందించేందుకు కషి చేస్తామని తెలిపారు. టీటీడీ బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జిల్లా ప్రింటింగ్‌ప్రెస్ చైర్మన్ మురళీమోహన్ రెడ్డి, మంత్రి పీఏ ముని తుకారం, ఎంపీ పీఏ బాలకష్ణమరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పెద్దిరెడ్డి

అభివృద్ధిని ఓర్వలేక శిలాఫలకాలు ధ్వంసం : డిప్యూటీ సిఎం

సైన్ గ్రానైట్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణ స్వామి

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: నియోజకవర్గంలో వివిధశాఖల ద్వారా నిధులు మంజూరు చేయించి సిమెంట్, తారురోడ్లు కొత్తగా నిర్మించి ప్రారంభోత్సవ శిలాఫలకాలు ఆవిష్కరిస్తే అభివద్ధి పనులు చూసి ఓర్వలేక కొందరు దుర్మార్గులు ఆ శిలాఫలకాలని ధ్వంసం చేయడం సమంజసంగా లేదని డిప్యూటీ సీఎం నారాయణస్వామి ధ్వజమెత్తారు. గంగాధర నెల్లూరు ఏపీఐఐసీకి కేటాయించిన భూముల్లో సైన్ గ్రానైట్ ఫ్యాక్టరీని ఆర్టీసీ వైస్‌చైర్మన్ విజయానందరెడ్డితో కలిసి డిప్యూటీ సీఎం ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సినిమాల్లో అయితే బాగా నటిస్తాడని, రాజకీయాల్లో ఒంటరిగా పోటీచేసే సత్తా లేక చంద్రబాబుతో కుమ్మక్కయ్యారని ఆరోపించారు. నారా లోకేష్ అనే అతను తనకి ఎవరో తెలియదని అయితే వాళ్ల తాత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ మాత్రం తెలుసు అని అన్నారు. ప్రజల కోసం పాదయాత్ర చేయడం లేదని, ప్రజల్లో కులతత్వాన్ని రెచ్చగొట్టే విధంగా చేయడానికి యువగళం పాదయాత్ర సాగే విధంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గాంధీ, ఎంపీపీ అనిత, ఎంపీడీవో శ్రీదేవి, సింగల్ విండో అధ్యక్షుడు వేల్మారు బాబురెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, సైన్ గ్రానైట్‌ఫ్యాక్టరీ యజమానులు చంద్రమోహన్, డేవిడ్, నేతలు గుణారెడ్డి, ఏకాంబరం దాముశెట్టి, హరిబాబు, రమేష్‌రెడ్డి, చిట్టిబాబు మొదలి, వెంకటేష్‌రెడ్డి, భారతి, కేశవులు ,మహిమదాస్, పాల్గొన్నారు.

చిత్తూరు చరిత్రలో నిలిచిపోయేలా...

50 అడుగుల మువ్వన్నెల జెండా ఆవిష్కరణ

50 అడుగుల జెండా ఆవిష్కరణలో ఎంఎల్ఏ, మేయర్, కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగరచరిత్రలో నిలిచిపోయేలా... నగరం నడిబొడ్డున... గాంధీ విగ్రహ కూడలి వద్ద 50అడుగుల భారీ జాతీయ జెండా స్థూపాన్ని శాశ్వతంగా ఏర్పాటు చేయడం జరిగిందని నగర ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. చిత్తూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహ కూడలిలో ఏర్పాటు చేసిన భారీ జాతీయ జెండాను గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గురువారం ఉదయం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నగర ప్రజలకు ఆహ్లాదకర వాతావరణ కల్పించేందుకు వీలుగా నగరంలో కూడళ్లను అభివద్ధి చేస్తున్నట్లు వివరించారు. చరిత్రలో చిత్తూరు స్థానాన్ని సుస్థిరం చేసేలా నగరపాలక అధికారులు, ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో 50 అడుగుల జాతీయ జెండాను ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు.

చదువుకు పేదరికం అడ్డురాదు : ఎంపిడిఓ

ప్రజాశక్తి- పెద్దపంజాణి: సమాజంలో చదువుకోవాలని తపనున్న ప్రతిఒక్కరికీ పేదరికం అడ్డురాదని అందుకు ప్రభుత్వాలు స్వచ్ఛంద నాయకులు తోడ్పాటు అందిస్తారని ఎంపీడీఓ శ్రీనివాస్‌విశ్వనాథ్ అన్నారు. గురువారం మండలంలోని రాయలపేట సాంఘీక సంక్షేమశాఖ బాలికల వసతి గహం సందర్శించి వ్యక్తిత్వ వికాశం, పోటీ పరిక్షలకు సంబంధించి కౌన్సిలింగ్ ఇచ్చారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతరకషితో ఎంచుకున్న లక్ష్యాన్ని చేరవచ్చని అన్నారు. ప్రభుత్వం బాలికల అభివద్ధికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని చెప్తూ దిశ యాప్, 1098 టోల్‌ఫ్రీ నెంబరుపై అవగాహన కల్పించారు. బాలికలతో మాట్లాడి వసతి గహంలో అందుతున్న సేవలపై ఆరా తీసారు. అనంతరం పిల్లలందరికీ భోజనం వడ్డించి వారితో సహపంక్తి భోజనం చేశారు. తాను కూడా ప్రభుత్వ వసతిగహంలో ఉండి చదువుకున్నాని, ఉద్యోగం వచ్చిన నాటి నుంచి ప్రతి గణతంత్ర దినోత్సవం నాడు, స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రభుత్వ వసతిగహం సందర్శించి సేవచేయడం తనకు ఆనవాయితీ అని సందర్భంగా ఎంపిడిఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి పి.అంజమ్మ, సర్పంచ్ అరుణ, పంచాయతీ కార్యదర్శి మహేశ్, వార్డన్ అరుణాభాయ్ పాల్గొన్నారు.

పిల్లలతో కలిసి భోజనం చేస్తున్న ఎంపిడిఓ

ఆర్డీవో రేణుక


పుత్తూరు మున్సిపల్ కార్యాలయంలో..


డిఆర్‌డిఎ పిడి తులసి

ఘనంగా గణతంత్ర దినోత్సవం

ప్రతిభకు పురస్కారాలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: 74వ గణతంత్ర దినోత్సవాన్ని పుర్కరించుకొని డిటిసి గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వశాఖల్లో పనిచేస్తున్న వృత్తిలో ప్రతిభచాటిన జిల్లా ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందించారు. డిఆర్ఓ రాజశేఖర్, జెడ్పి సిఇఒ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిణి లక్ష్మి, ఆర్‌డిఒ రేణుక, స్త్రీ శిశు సంక్షేమశాఖ పిడి నాగశైలజ, వ్యవసాయశాఖ జేడి మురళికృష్ణ, ఉద్యానశాఖాధికారి మధుసూదన్‌రెడ్డి, జిల్లా గణాకాధికారి ఉమాదేవి, జిల్లా పట్టుపరిశ్రమ అదికారి శోభరాణి, కలెక్టరేట్ సూపరిండెంట్ వెంకటేశ్వరన్, నగరి ఆర్‌డిఒ సుజనలతో పాటు జిల్లా వ్యాప్తంగా 607 మందికి ప్రశంసాపత్రాలు, అవార్డులను ప్రధానం చేశారు.

బంగారుపాళ్యం: మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావుకు గణతంత్ర దినోత్సవం రోజు జిల్లా కలెక్టర్ హరినారాయణన్, జెడ్పి చైర్మన్ శ్రీనివాసులు చేతుల మీదుగా ఉత్తమ ఎంఈఓ అవార్డును అందుకున్నారు.

యాదమరి: మండలంలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న పలువురు అధికారులు, కార్యాలయ సిబ్బంది 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. మండల తహశీల్దార్ వై.చిట్టిబాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి గజేంద్రుడు, యూనియన్ బ్యాంక్ మేనేజర్ రెడ్డిమోహన్, బాలికల వసతి గృహం హాస్టల్ వార్డెన్ సి.కుసుమ కుమారి, యాదమరి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ గోపిరెడ్డి, మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆఫీస్ సబార్డినేటర్ భారతి ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

సోమల: సదుం మండలంలో ఐదుగురు ఉత్తమ సేవా పురస్కార అవార్డులు అందుకున్నారు. చెరుకువారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి గిరీష, తాసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ వరప్రసాద్, ఏపీడి శ్రీనివాసులు, ఎస్సై మారుతిలకు ఉత్తమ సేవా పురస్కారాలను కలెక్టర్ అందజేశారు.

వెదురుకుప్పం: ఎస్పీ రిశాంత్ రెడ్డి చేతుల మీదుగా వెదురుకుప్పం ఎస్ఐ గోపి ఉత్తమ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. అలాగే ఎంపిడిఓ సుధాకర్‌రావు జెడ్‌పి ఛైర్మన్ శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

యాదమరి: ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను యాదమరి తహశీల్దార్ వై.చిట్టిబాబుకు కలెక్టర్ ప్రశంసాపత్రాన్ని అందించారు.

రామకుప్పం మండలంలోని స్పెషల్ బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ అనిల్ కుమార్‌కు ఎస్పీ రిశాంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు

పాలసముద్రం: స్థానిక రెవెన్యూ, ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీడీవో ఎస్ విద్యావతి, తహశీల్దారు బాబు, జడ్పిటిసి సభ్యులు అన్బలగన్, వైస్‌ఎంపీపీ శేఖర్, ప్రజాప్రతినిధులు కలిసి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

గంగాధరనెల్లూరు: రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ ఇన్బనాధన్, డీటీ తులసిరామ్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శ్రీనివాస రావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీదేవి, ఎంపీపీ అనిత, వైస్‌ఎంపీపీ హరిబాబు, ఐసిడిఎస్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సుజాత, ఉపాధి హామీ ఎపిఓ శ్రీనివాసులు, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ గీత, ఎట్టేరి శ్రీ భానోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో కరస్పాండెంట్ నాగేశ్వరరావు, హెచ్.ఎం. లావణ్య జాతీయ జెండాను ఎగురవేశారు.

నగరి: స్థానిక పభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ భాస్కర్ రాజు జెండా ఎగురవేసి అనంతరం విద్యార్థులకు బహుమతులను అందించారు.

బంగారుపాళ్యం: స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐ నర్సింహారెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బెన్‌రాజ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీధర్, విద్యాశాఖలో విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు పాఠశాలల్లో మువెన్నెల జెండాను ఎగరవేశారు.

సోమల: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య జాతీయ జెండా ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలను పంచిపెట్టారు.

(సోమల ఫొటో పెట్టాలి యాడ్ న్యూస్)

కార్వేటినగరం: అమరవీరుల త్యాగఫలమే నేడు జరుపుకుంటున్న గణతంత్ర దినోత్సవమని ఎంపీపీ లతఅన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయంలో మండల విద్యావనరుల కార్యాలయం, పంచాయతీ కార్యాలయాల్లో త్రివర్ణ పథకాలను ఎగుర వేసి ఘనంగ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుకున్నారు.

బైరెడ్డిపల్లి: మండల మేజిస్ట్రేట్ కుమారస్వామి, ఎస్సై వెంకట నరసింహులు, ఎంపీపీ ఎం.రెడ్డప్పలు మండలంలోని తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో, బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసి వందనం నిర్వహించారు

గంగవరం: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే వెంకటగౌడ్ మండల అభివద్ధి కార్యాలయం, పంచాయతీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

పుంగనూరు: స్థానిక ఎంపీడీవో కార్యాలయావరణంలో ఎంపీపీ అక్కి సానీ భాస్కర్ రెడ్డి గురువారం జాతీయ జెండాలు ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలు ఆవరణంలో రాష్ట్ర జానపద అభివద్ధి చైర్మన్ కొండవీటి నాగభూషణం, ముడా చైర్మన్ వెంకట్‌రెడ్డి యాదవ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

పలమనేరు: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఎన్.వెంకటే గౌడ త్రివర్ణ పతకాన్ని ఎగురవేసి, జెండా వందనం చేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పవిత్ర మురళీకష్ణ, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, వైస్‌చైర్మన్ ఛాన్మకమాల్, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. అలాగే టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి అమరనాథరెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి.

పెద్దపంజాణి: ఎంపీడీవో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హనుమంతు, సింగల్ విండో కార్యాలయంలో చైర్మన్ శంకరప్ప జాతీయ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ అఖిల జాఫర్, ఎంపీటీసీ శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణప్ప, పాల్గొన్నారు.

యాదమరి: మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ బి.ధనుంజయరెడ్డి, ఎంపీపీ సురేష్, ఎంపీడీవో శివరాజ్, జాతీయ జెండా పతాకావిష్కరణ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వై.చిట్టిబాబు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సుమన్, ఎంఆర్‌సిలో ఈఓ రుక్మిణి జాతీయ జెండాను ఎగరవేశారు.

రామకుప్పం: మండల పరిషత్, రెవెన్యూ, ప్రాథమిక ఆసుపత్రి, మండల విద్యాశాఖ, జడ్పీ, ప్రాథమిక ఉన్నత పాఠశాల, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జెడ్పిటిసి నితిన్ రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షుడు బాబు రెడ్డి త్రివర్ణ మువ్వల జెండాను ఎగురవేసి గణ తంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరిపారు.

చిత్తూరుఅర్బన్: యాదమరి మండల పరిధిలోని పీఈఎస్ పబ్లిక్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 21 నుంచి 25వ తేదీ వరకు చాలా ఘనమైన రీతిలో క్రీడావారోత్సవాలు నిర్వహించడం జరిగింది. పిల్లలందరూ అమిత ఉత్సాహంతో ఆటలలో కూడా వారి సత్తా చాటుతామంటూ ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలను కైవసం చేసుకుని, వారికి ఎందులోనూ తిరుగులేదని చదువుతో పాటు ఆటలలోనూ ముందంజలో ఉంటామని నిరూపించుకున్నారు. ఇందులో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం నాడు పిఈఎస్ పబ్లిక్ పాఠశాల ప్రిన్సిపాల్ వైవి.కష్ణబాబు బహుమతి ప్రదానం చేశారు.

గంగవరం: పంచాయతీలో ఉత్తమ సేవలందించిన పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్‌పిల్లేకి ప్రభుత్వం అవార్డు ప్రకటించడంతో కలగటూరు గ్రామానికి చెందిన ప్రజలు గురువారం సచివాలయంలో దశ్యాలవతో పూలమాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ తమ పంచాయతీకి ఎలాంటి సమస్య వచ్చినా కార్యదర్శి దష్టికి తీసుకు వెళితే వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించి తమ గ్రామానికి సేవలందించడంతోని ప్రభుత్వం ఈ సేవాపథకాన్ని అందజేసిందని అన్నారు. ఎంపీటీసీ భారతి రమేష్, జమీర్, సుమంత్, రహమాన్ పాల్గొన్నారు.


జెడ్పి చైర్మన్ సిసి సురేంద్రరెడ్డి


ఎంఎస్‌పి నాగేశ్వరావు

అగ్రికల్చర్ జేడి మురళికృష్ణ

డిఆర్ఓ రాజశేఖర్


ఐసిడిఎస్ పిడి నాగశైలజ


నెహ్రూ యువకేంద్రం కోఆర్డినేటర్ దిలిప్ కుమార్

పెద్దపంజాణి

గంగవరం

గంగాధరనెల్లూరు

బైరెడ్డిపల్లె


బంగారుపాళ్యం..

యాదమరి


సోమల


వెదురుకుప్పం

వెదురుకుప్పంలో..

రామకుప్పం..


పాలసముద్రంలో...

కార్వేటినగరంలో..

పలమనేరులో..

నగరిలో

'వైయస్సార్ బీమా' ఆర్థిక సహాయం

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: వైయస్సార్ బీమా పథకంలో ఆర్థిక సహాయం అందిస్తున్నట్టు బంగారుపాళ్యం సర్పంచ్ ఉమాదేవి అన్నారు. గురువారం గ్రామపంచాయతీ సచివాలయం-1లో అనారోగ్యం కారణంగా గట్టు గణపతి మరణించారు. వారి కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్ బీమా పథకం ద్వారా రూ.10వేలు చెక్కును పంచాయతీ కార్యదర్శి శంకరయ్య ఆధ్వర్యంలో అందజేశారు. సర్పంచ్ ఉమాదేవి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలను ఆదుకునేందుకు వైయస్సార్ బీమా నేస్తంను రాష్ట్రప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. ఎంపీటీసీ ఉషారాణి, వార్డు సభ్యులు దేవిక, నాయకులు కష్ణమూర్తి, వరదయ్య పాల్గొన్నారు.

28న ద్విచక్రవాహనాలు వేలం

ప్రజాశక్తి- కార్వేటినగరం: ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని పాలసముద్రం, శ్రీరంగరాజపురం, వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాల్లో అక్రమంగా సారా తరలిస్తూ ఎక్సైజ్ అధికారులకు పట్టుబడిన ద్విచక్రవాహనాలను 28వ తేదీ వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సిఐ నాగరాజు తెలిపారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిఐ మాట్లాడుతూ డిప్యూటీ కమిషనర్ ఎస్ఈబీ అనంతరపురం వారి ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ ఎస్ఈబీ చిత్తూరు వారి ఆధ్వర్యంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ కార్వేనగరం పరిధిలో నాటుసారా తరలిస్తూ పట్టుబడిన వాహనాలను 28వ తేదీ ఉదయం 10.30గంటలకు వేలం వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు కార్యాలయంలో ముందస్తు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొన వచ్చని పేర్కొన్నారు.

సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి- కార్వేటినగరం: స్థానిక బాలాజీనగర్లో వెలసి ఉన్న శ్రీషిరిడీ సాయినాధుని ఆలయంలో గురువారం ప్రత్యేకపూజలు, అభిషేకాలు చేపట్టారు. అనంతరం స్వామివారిని పట్టువస్త్ర సుగంధ భరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ క్రమలో భాగంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుమార్తె వైఎస్సార్సీపీ మహిళా నాయకురాలు కపాలక్ష్మి, ఎంపీపీ లతబాలాజీతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అధ్యక్షుడు లతబాలాజీ స్వామివారిని దర్శించుకున్న కపాలక్ష్మిని దుశాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఆలయ అర్చకులు రావూరి రవిస్వామి వేద మంత్రాలతో మంత్రి కుమార్తెకు ఆశీర్వచనలు అందించి తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

యువగళం విజయవంతం కావాలి

ప్రజాశక్తి- పులిచెర్ల: నారా లోకేష్ యువగళం పేరుతో ప్రారంభిస్తున్న పాదయాత్ర విజయవంతం కావాలని మండల టీడీపీ అధ్యక్షులు కష్ణమూర్తి నాయుడు తెలిపారు. మండలం ఎల్లంకివారిపల్లి పాలేటమ్మ ఆలయంలో మండల టీడీపీ నాయకులు పూజలు నిర్వహించారు. కష్ణమూర్తి నాయుడు మాట్లాడుతూ కుప్పం నుంచి ప్రారంభిస్తున్న నారా లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా ముందుకు కొనసాగుతుందన్నారు. యువగళం పాదయాత్ర చరిత్రలో నిలుస్తుందని, ప్రజాసమస్యలను తెలుసుకుంటూ నారా లోకేష్ ముందుకు సాగుతారని తెలిపారు. ఎంపీటీసీ సింధు రవి, నాయకులు గోపి నాయుడు, శంకర్, దేవ, పురుషోత్తం నాయుడు, విశ్వనాథ నాయుడు పాల్గొన్నారు.

రామకుప్పం: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర జయప్రదం కావాలని స్థానిక సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో విశేష పూజలు చేశారు. గురువారం ఉదయం రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి పర్వీన్‌తాజ్ మండల నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి పూజలు నిర్వహించి ప్రార్థన చేశారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి, మండల అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహులు, మాజీ మండలాధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి ,గంట్లప్ప గౌడు, రామ్మూర్తి పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి- వెదురుకుప్పం: ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకోవాలని బొమ్మయ్యపల్లి సర్పంచ్ గోవింద్ అన్నారు. గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా బొమ్మయ్యపల్లి ప్రాథమిక పాఠశాలలో 40 మంది, విద్యార్థులకు అలాగే అంగన్వాడీ కేంద్రంలో 15 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు రాజయ్య ఉపాధ్యాయులు పరదేశీ, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమలకు పాదయాత్ర

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని బైరెడ్డిపల్లి, కల్లాడు, శివాడి చెన్నారెడ్డిపల్లె, నెల్లిపట్ల గ్రామాలకు చెందిన భక్తులకు తిరుమల శ్రీవారి దర్శనార్థం పాదయాత్రను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారందరూ వారి గ్రామాలనుంచి పలమనేరు గుండుబావి వద్దకు చేరుకుని అక్కడి నుంచి పాదయాత్రగా తిరుమలకు బయలుదేరినట్లు టైలర్ బాబు తెలిపారు.

పెండింగ్ దరఖాస్తులు అప్‌లోడ్ చేయండి

ప్రజాశక్తి- పెద్దపంజాణి: జగనన్న చేదోడు లబ్ధిదారుల దరఖాస్తుల ప్రక్రియ ముగింపు దగ్గరపడటంతో మండల పరిషత్ అభివద్ధి అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ పంచాయతీ కార్యదర్శులకు, వెల్ఫేర్ అసిస్టెంటులకు పలుసూచనలు చేశారు. రాయలపేట సచివాలయంలో చేదోడు లబ్దిదారులందరూ పేదవారని గ్రామ సచివాలయం పరిధిలో జరగాల్సిన ఈప్రక్రియ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంటులు, రెవెన్యూ సమన్వయం చేసుకుని కులధవీకరణ, ఆదాయ ధవీకరణ పత్రాలను సకాలంలో అప్‌లోడు చేసి ఏఒక్క లబ్దిదారుడు నష్టపోకుండా చూడాలన్నారు. ప్రభుత్వం ఈనెల 30వ తేదీన ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తుందని అన్నారు. మండలంలో 244 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని వాటన్నిటినీ అప్‌లోడ్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈసందర్భంగా రాయలపేట నెం1 సచివాలయం, కమ్మపాలెం సచివాలయం ఎంపిడిఓ శ్రీనివాస విశ్వనాథ్ సందర్శిచారు. స్థానిక సర్పంచ్ అరుణ మునిరాజ, పంచాయతీ కార్యదర్శి మహేశ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బలిజ కులస్తుల 12వ వార్షికోత్సవం విజయవంతం

ప్రజాశక్తి- పలమనేరు: స్థానిక వీటిఎస్ కళ్యాణమండపంలో గురువారం ఉదయం బలిజ కులస్తుల 12వ వార్షికోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈసమావేశం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, గౌరవ అధ్యక్షులు సుధాకర్, ప్రెసిడెంట్ బాబు, కార్యదర్శి కిరణ్‌కుమార్ సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు ఎమ్మెల్యే జంగాలపల్లి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే మనోహర్, మాజీ మేయర్ కటారి హేమలత, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకుల గజేంద్ర ప్రసాద్ ప్రభాకర్, దాసరి రాము, ఆర్కాట్ కష్ణప్రసాద్, గోపి రాయల్, పూలచందు, డాక్టర్ కరుణానిధి, రామ్మూర్తి, శివరాం, నరేంద్ర హాజరై మాట్లాడారు. ఇన్నేళ్లుగా అందరికీ పల్లకిలు ఎక్కించడం జరిగిందని, తాము కూడా రాజకీయంగా ఆర్థికంగా బలోపేతం కావలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. బలిజ కులస్తులకు రిజర్వేషన్ సౌకర్యం కోసం కషిచేయాలన్నారు. శ్రీకష్ణ దేవరాయుల విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ కూడా చేయడం జరిగిందని, ఫిబ్రవరి 16వ తేదీ శ్రీకష్ణ దేవరాయుల జయంతిరోజు విగ్రహం ప్రతిష్టించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా శ్రీకష్ణదేవరాయల విగ్రహం దాత ఆకుల గజేంద్ర ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. మాజీ సైనిక్ ఉద్యోగులను, సీనియర్ సిటిజనులను సన్మానించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సుబ్బ నాగయ్య, నరేష్, దైవప్రసాద్, శంకర, కిషోర్, జానకి, కోటి, వాసు, రఘు, శ్యామ్, శివ, రవి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి - ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం : రెండు కార్లు ఢీకొని ఒకరు మృతి చెంది, ముగ్గురికి గాయాలైన సంఘటన గురువారం సాయంత్రం మండలంలోని కేజీ సత్రం వద్ద చోటు చేసుకున్నది. సీఐ నరసింహారెడ్డి ఇచ్చిన సమాచారం ప్రకారం బెంగళూరు నుండి పుత్తూరు వెళ్తున్న కారు చిత్తూరు నుండి బెంగళూరుకు వెళ్తున్న కారు డివైడర్‌ను ఢీకొని పుత్తూరు వైపు వెళ్తున్న కారును ఢీకొన్నది. ఈ సంఘటనలో కార్ డ్రైవర్ మనన్ సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. అలాగే మరో కారులో ప్రయాణిస్తున్న పుత్తూరుకు చెందిన లోకనాథం నాయుడు కుమారుడు రాధాపతి, భార్య ప్రేమ, బెంగళూరు వైపు వెళుతున్న కారులో గోకుల్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. అనంతరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని డ్రైవర్ మనన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్టు పోలీసులు తెలిపారు.

స్కేటింగ్‌లో విద్యార్థికి బంగారు పతకం

ప్రజాశక్తి -బంగారుపాళ్యం : తిరుపతిలో శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆవరణలో గత రెండు రోజులుగా జరిగిన రాష్ట్రస్థాయి 66వ స్కూల్ గేమ్స్ అండర్ 14 రోల్ బాల్ క్రీడా పోటీల్లో మండలంలోని నలగం పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు కుమారుడు య న్ పీ. హర్షత్ బాలుర విభాగంలో చిత్తూరు జిల్లా తరపున మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర పర్యాటక క్రీడా శాఖ మంత్రి రోజా చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నాడు. విద్యార్థి చిత్తూరు బీవీ రెడ్డి పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. క్రీడలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జయప్రకాష్ నాయుడు ,మాజీ ఎంపీపీ సుచిత్ర, మాజీ ఏఎంసి ఛైర్మన్ జయచంద్ర నాయుడు, గామస్థులు అభినందించారు.

శ్మశాన వాటికలు సర్వే

ప్రజాశక్తి- పెద్దపంజాణి: జిల్లా అధికారులు ఆదేశాల మేరకు మండల రెవెన్యూ అధికారులు దళితులు నివసించే గ్రామాల్లో శ్మశాన వాటికలను సర్వేచేసి ఆయా గ్రామాల దళితులకు కేటాయించారు. పలమార్లు మానిటరింగ్ కమిటీ సభ్యులు విన్నపం మేరకు కలెక్టర్ స్పందించి వెంటనే దళితులు నివసిస్తున్న గ్రామాల్లో శ్మశాన వాటిక సర్వేచేసి వారికి అప్పగించాలని మండల రెవెన్యూ అధికారులకు ఆదేశాలు వచ్చాయని దళిత నాయకులు అమర్ నారాయణ తెలిపారు. తహశీల్దార్ హనుమంతు, వీఆర్వో వెంకటేష్, సర్వేయర్ సుకన్య, మానిటరీ కమిటీ సభ్యులు అమరనారయణ, ఫీల్డ్ అసిస్టెంట్ కిషోర్, గ్రామస్తులు పాల్గొన్నారు.